

పుస్తక సమీక్ష






యుగాల, తరాల, కాలాల, నాగరికతల కుటుంబ వ్యవస్థకు తప్పనిసరిగా అమ్మ, నాన్న పాత్ర ప్రధానమైందే... ఏ కాలంలోనైనా.. ఏ నాగరికతయినా... అమ్మ అమ్మే... నాన్న నాన్నే... అమ్మ జన్మనిస్తే... నాన్న జీవితాన్నిస్తాడు... అమ్మ తొలిదైవమైతే... నాన్న మలిదైవంగా భావిస్తాం...

తెలుగు సంస్కృతిలో 'నాన్న', 'అమ్మ' రెండూనూ రెండక్షరాల ప్రేమను పంచే పదాలు... ఇద్దరూ గొప్పవారే... సమకాలీన ఆధునిక నాగరిక ప్రపంచంలో... స్వార్థం గొడుగు నీడలో సేద దీరుతూ.. తమ తల్లిదండ్రులను వారి జీవన సంధ్యలో నిరాదరణకు గురి చేయడాన్ని గమనిస్తున్నాం... కన్నవాళ్ల మీద ప్రేమ అక్కడక్కడ క్రమంగా తగ్గడాన్నీ చూస్తున్నాం... కొంతమేరకైనా అమ్మ, నాన్నలను ప్రేమతో చూసుకోవాల్సిన బాధ్యతలను గుర్తు చేయాల్సిన అవసరం కనబడుతోంది.

అమ్మ నాన్నలు ఎవరికి వారే పోటీపడి... సమన్వయంతో తమ పిల్లల ఉన్నతిని కాంక్షిస్తారు. అమ్మ గొప్పదనాన్ని తెలియజెబుతూ సాహితీరంగాన అనేక సంకలనాలు వెలువడ్డాయి. అలాగే నాన్న ఔన్నత్యాన్ని చాటి చెబుతూ గ్రంథాలూ ప్రకటించబడినాయి.. సంసార రథాన్ని లాగి జీవన క్షేత్రాన్ని సుసంపన్నం చేసేది నాన్నే... కుటుంబ భారాన్ని మోస్తూ... తమ పిల్లలకు నడక.. నడత నేర్పి ప్రయోజకులిగా తీర్చి దిద్దడంలో ప్రధాన భూమిక పోషించేదీ నాన్నే..

నాన్నపై తమ గౌరవాన్ని, అభిమానాన్ని... ఆత్మీయతను చాటుకుంటూ శతాధిక కవులు తమ నాన్నలను గుర్తుకు తెచ్చుకుని కవితలు రాశారు. ఈ కవితలన్నింటినీ – నల్లగొండకు చెందిన కవయిత్రి భానుశ్రీ కొత్వాల్ 'నాన్న' కవితా సంకలనాన్ని తమ సంపాదకత్వంలో వెలువరించి.. తెలుగు కవిత్వాన్ని మరింత శోభాయమానం చేశారు. భానుశ్రీ కొత్వాల్ తమ నాన్న గారి పట్ల ఉన్న గౌరవాన్ని చాటుకుంటూ.. ఊహ తెలిసినప్పటి నుండి తమ నాన్నతో పెనవేసుకున్న అనుబంధాన్ని.. కూతురిగా ఆమెకు ఆయన పంచిన ప్రేమను... ప్రకటిస్తూ 'నాన్న' కవితా సంకలనం తేవాలని సంకల్పించారు. ఈ క్రమంలోనే భానుశ్రీ కొత్వాల్ తమ

# నాన్నకు ప్రేమతో...

(శతాధిక కవుల నాన్నలకు కైతల దండ)

(20వ జూన్ పితృదినోత్సవ సందర్భంగా)

సంపాదకత్వంలో శతాధిక కవుల నుండి 'నాన్న'పై కవితలను సేకరించి ఓ సంకలనాన్ని వెలువరించడం స్వాగతించదగింది.

'కవుల నాన్నలకు కైతల దండ' అంటూ డా॥ నందిని సిధారెడ్డి, 'తెలుగు కవిత్వానికి విలువైన చేర్పు' అంటూ డా॥ మృణాళిని.. 'నాన్న పాదాలకు కన్నీళ్లతో' అంటూ డా॥ సుద్దాల అశోక్‌తేజలు ముందుమాటలను రాసి ఈ సంకలనానికి మరింత శోభను కూర్చారు.

'నాయన యాదిలో' ఆచార్య ఎన్.గోపి తమ కవితలో... ఆయన తలపై మూటలెత్తుకుని తిరిగిన ఊర్లన్నీ నేను యిప్పుడు కారులో తిరుగుతున్నాను. ఆయన జీవితమే నాకు దీవెనయిందని డా॥ గోపి తమ నాన్నపై గౌరవాన్ని చాటుకున్నారు.

'నాన్న సుఖము' నాకు ఈ జన్మలో లేదు. నాన్న ఎటులుండునో నేను చూడలేదంటూ తమ ఐదు నెలల పసిప్రాయంలోనే నాన్నను కోల్పోయిన డా॥ కూరెళ్ల విఠలాచార్య తమ వేదనను ప్రకటించారు.

అమ్మది ఏకపాత్రాభినయం... నాన్నది బహుముఖ పాత్ర అంటూ బి.రాములు రాస్తే... నువ్వు దున్నిన సెలక– సెమట సుక్కలని ఆరనివ్వలేదు.. మొలకల నిన్ను చూసుకోవాలని డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి అంటే.. అప్రకటిత, అప్రమేయ, అనుపమాన యోధుడిగా తమ నాన్నను వేణుసంకోజు అభివర్ణించారు.

భక్తిని నాలో నింపిన భాగవతోత్తముడు మా నాన్న అని ఆచార్య మసన చెన్నప్ప అంటే... మనిషితనం చాలించాకే కదా... నాయన పిట్టయి నా వెంట తిరుగుతున్నది అంటూ నాన్నతో పెనవేసుకున్న బంధాలను డా॥ ఏనుగు నర్సింహారెడ్డి తమ కవితలో నిక్షిప్తం చేశారు. భుజాన బాధ్యతల ఉప్పు బస్తా వేసుకుని.. పదకొండేళ్లకే ఇంటి కథానాయకుడైన బండెద్దు మా నాన్న అంటూ డా॥ బెల్లి యాదయ్య రాస్తే... నాన్న నిన్ను చూడాలని ఉంది.. ఒక్కసారి రావూ అంటూ డా॥ శిలాలోలిత వేడుకున్నారు.

నా కలలు మొలకెత్తుతుంటే నన్ను నాటిన నాయన నా వర్తమాన పూదోట అంటూ మునాసు వెంకట్ పేర్కొంటే.. అజ్ఞానమనే ముసుగు తొలిగాకే నాన్న జలపాతమే కాదు... చల్లగా మెల్లగా పారే సెలయేరని గ్రహించా నంటూ నేనూ (దాస్యం సేనాధిపతి) కవితను రాయడం జరిగింది. మా అయ్య శ్రమోపదేశమే ఈ విశ్వానికి శిరోధార్యం అంటూ డా॥ కోయి కోటేశ్వరరావు రాస్తే.. ఇప్పటికీ.. ఎప్పటికీ నాన్నే నాకు స్ఫూర్తి, నాన్నే నాకు శక్తి అంటూ డా॥ సూర్యా ధనంజయ్ రాశారు. పెదాలు కలిసి పలకని పదమని నాన్నను ఎడబాపిందెవరు? అని అంబటి వెంకన్న ప్రశ్నిస్తే.. నాన్న ఔన్నత్యాన్ని చూసి ఎవరెస్టు కూడా సిగ్గు పడుతుందని డా॥ తండు కృష్ణ కౌండిన్య తమ నాన్నపట్ల గౌరవాన్ని చాటుకున్నారు. నువ్వు పంచిన ఆ ప్రేమ పరిమళాలను గుర్తు చేసుకుంటున్నామంటూ డా॥ దార్ల వెంకటేశ్వర రావు పేర్కొంటే... నువ్వు పాడిన విషాద గీతాల కన్నీరు నా పాళీలోంచి ఒలుకుతుందంటూ సైబాబా రాశారు. పేదరిక విషనాగు పట్నానికి తరిమితే.. చాపల కంపనీలో వొట్టి చాపై తేలిందంటూ తగుళ్ళ గోపాల్ రాస్తే... నాన్న నువ్వే ఒక ఆత్మీయత... నువ్వే ఒక అనురాగపు నడక అంటూ పాలడుగు సరోజినీ దేవి రాశారు. అస్తమించని సూరీడుగా సరికొండ నరసింహరాజు వర్ణిస్తే – నోటిలో సిగరెట్ పెట్టుకుని పాత సినిమాలోని హీరోలా భాసిల్లారని ఎన్.ఐలయ్య తమ నాన్నను గుర్తు చేసుకున్నారు. ఆడపిల్ల పుట్టిందని నాన్న వ్యాకుల పడలేదని డా॥ కందేపి రాణిప్రసాద్ అంటే.. విద్యా నిచ్చెనలు ఎక్కున్నా.. అంతస్థుల మూలాలకు తాపీతో ఊపిరి పోసిన శ్రామిక ఇంజనీరుగా తమ నాన్నను కవి మండలస్వామి అభివర్ణించారు. నాన్న లేని కుటుంబం రవిలేని ప్రపంచమై.. కవి లేని సమాజమైందని పెరుమాళ్ళ ఆనంద్ అంటే.. రెక్కలే సాధనాలుగా, స్వేదమే పెట్టుబడిగా నా ఆశాసౌధాలు నిర్మించిన నిత్య కార్మికుడివి నీవు అంటూ సాగర్ల సత్తయ్య తమ నాన్న పట్ల గౌరవాన్ని చాటుకున్నారు.

అన్నీ తెలుసునని విర్రవీగిన మాకే కనీసం మా నాన్న గురించైనా సరిగా తెలియదంటూ డా॥ మల్లిపూడి రవిచంద్ర అంటే.. ప్రతీ పనిలో మీ నిబద్ధత నన్ను పలకరిస్తుంటాయని డా॥ మంగళ మక్కపాటి పేర్కొన్నారు. నాయిన తోడు కరువైతే బతుకంతా దుర్భరమని శ్రీదాస్యం లక్ష్మయ్య రాస్తే... కనుల ప్రమిధలో జ్ఞానజ్యోతిగా శివేగారి చిన్నికృష్ణ అభివర్ణించారు.

నా ఉనికికి చిరునామా నువ్వే అంటూ డా॥ షాజహానా రాస్తే... నిరాడంబరత, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం మానాన్న అంటూ డా॥పొందాల మహేశ్వర్ తమ కవితను రూపుదిద్దారు. ఇప్పటికీ.. మా నాన్న పక్షి జ్ఞాపకాల రెక్కలకిందే కోడిపిల్లల్లా తలదాచుకున్నామంటూ చిత్తలూరు రాస్తే.. తాను కాగడై.. వెలుగుకై బిడ్డదారికి దిక్సూచిగా నిలిచారని గిరిప్రసాద్ చెలమల్లు పేర్కొన్నారు. నాన్న అక్షరం క్షరం కాదు.. నిత్యం వెన్నంటి వుండే అక్షరమంటూ సాబిర్ రాస్తే... మౌనయోగం అవలంభించిన మునీశ్వరుడిగా గంజి దుర్గాప్రసాద్ వర్ణించారు. నాన్న! మీ పేరు విన్న క్షణం నా మనసు గర్వంతో కొత్త జీవమవుతుందని డా॥ బండారు సుజాత శేఖర్ అంటే.. నాన్న అని పిలవడానికి గర్విస్తానంటూ పాట మోహన్‌రెడ్డి తమ కవితను తీర్చిదిద్దారు.

ఎగుడుదిగుడు తొవ్వల్ల నడ్సినా కచ్చురానికి కష్టం కలిగియ్యని ఇరుసు మా అయ్య అంటూ అల్లాడి శ్రీనివాస్ పేర్కొంటే.. నా అక్షరాలు అవి నీ చేవ్రాలు అంటూ దండమూడి శ్రీచరణ్ తమ కవితను రాశారు.

పచ్చపువ్వు మోముతో బంధాలను భుజాలకెత్తుకునే వాడు మా నాన్న అంటూ శారద ఆవాల రాస్తే... బాధలన్నీ మనలోనే సమాధి చేసి... ఎదుటివారికి నవ్వులు పంచాలని నాన్నే నేర్పించాడని వాసరచెట్ల జయంతి పేర్కొన్నారు. జీవిత తోటమాలిగా జంధ్యాల రఘుబాబు వర్ణిస్తే.. ఇప్పుడు మా నాన్న నాకో పవిత్ర గ్రంథం అంటూ నల్లు రమేష్ తమ కవితను రాశారు. కన్నులతో కడుపు తుడిమి... ఊహల్లో బాటలు వేశారని ముద్దం భాగ్యరాణి రాస్తే... నా హృదయం మూగబోయినప్పుడల్లా.. నా స్పందనవై పోతావంటూ పుట్టి గిరిధర్ రాశారు. నడక నేర్పిన చేతులు నట్టేట ముంచి వెళ్లాయని డా॥ భీంపల్లి శ్రీకాంత్ తమ వేదనను ప్రకటిస్తే.. గతుకులు లేని రోడ్డులా.. తన జీవితాన్ని నా ముందు పరిచాడంటూ డా॥ కందుల శ్రీను పేర్కొన్నారు.. కనబడకుండా నిలబడటం నేర్పింది నాన్నేనంటూ తిప్పాన హరిరెడ్డి రాస్తే.. నీ వాలు కళ్ల ఆశల సౌధానికి నిచ్చెనవయ్యావంటూ పాలకుర్తి నాగజ్యోతి, మార్పు జీతంలోనే కాని ఆయన జీవితంలో కాదంటూ వడ్డాది రవికాంత్ శర్మ తమ నాన్నను ఉన్నతంగా చిత్రించారు.

నీ భుజాల మీద నిలబడి చూసిన ఈ ప్రపంచంలో నువు లేకుండా ఒంటరిగా నీ తలపులో చరిస్తున్నానంటూ మోత్కూరు శ్రీనివాస్, అనునిత్యం నీ చరణాలకు నా మది స్వరం దాసోహం అంటూ తుల శ్రీనివాస్ తమ కవితను తీర్చిదిద్దితే.. ఇంకా తడియారని నీ జ్ఞాపకాల ఊట మనసును తడిమేస్తుందంటూ నస్రీన్‌ఖాన్ రాశారు. నుదుటిపై శీతల సమీరపు మృదుస్పర్శ బాపు అంటూ వెల్మల జయపాల్‌రెడ్డి,.. వాలని సూరీడంటూ జనార్దనాచారి గుగ్గిళ్ళ, నాన్న భుజానికెక్కి సంతలో తిరుగుతుంటే.. అంబారీ ఎక్కినంత సంబర పడ్డానంటూ తమ సంతోషాన్ని బాపురం నరహరిరావు, ... మా ముద్దుకోసం నాన్న పాదాలు ఎన్ని ముళ్లను ముద్దాడాయోనంటూ దాసరి మోహన్‌లు తమ కవితను రూపుదిద్దారు. నువ్వు ఎప్పటికీ వాడిపోని సుమానివేనంటూ అయిత అనిత అంటే... నా అస్థిత్వం నువ్వే నంటూ సయ్యద్ జహీద్ అహ్మద్ పేర్కొన్నారు.

నేను నాన్నగా మారిన వేళ.. నాన్నంటే ఏమిటో తెలిసొచ్చిందంటూ ఐనకోట రవికుమార్ రాస్తే... నాన్నా... నీ కాళ్ళను నా కన్నీటితో కడగాలని ఉందంటూ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి పేర్కొన్నారు.. నా సర్వం నువ్వే నాన్న అంటూ డబ్బీకార్ సురేందర్ అంటే.. నా యొక్క ప్రతి అడుగు నీదేనంటూ సర్ఫరాజ్ అన్వర్ రాశారు. నా ఉన్నతి కోసమే తమ చెమట చుక్కలయ్యాడని నాగమోహన్ యెలిశాల అంటే.. హరివిల్లు రంగులు మా బతుకులో నింపి.. తృప్తిగా తాను గోదారి ఒడిలో ఒదిగిపోయాడంటూ వకుళ వాసు రాశారు. నాన్న నాకు ఆలంబన ప్రేరణ.. ఊపిరి ధైర్యం అన్నీ అంటూ పూదత్తు కృష్ణమోహన్ అంటే... అన్నీ నీపై నిలుస్తున్నా... చివరికి ఎవరికి ఏమి కాని వెర్రి తండ్రిగా మిగులుతున్నావంటూ నల్లెంకి శంకర్ వాపోయారు. మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం అతడు.. మట్టి మనుషుల జీవనానికి పట్టుకొమ్మ తను అంటూ సదాశ్రీ శ్రీమంతుల తమ కవితను కొనసాగిస్తే... నాన్న ఒడి నాకు గొప్ప సింహాసనమంటూ ఓరువాల సరిత నరేష్ కొనియాడారు. సూరీడల్లే నాన్న ఎప్పుడూ ఉదయిస్తూనే ఉంటాడంటూ శైలజ మంగళంపల్లి.. కారణజన్ముడంటూ పేరిశెట్ల శివకుమార్ రాస్తే... నా గుండె పుస్తకంలో దాచుకున్న నెమలీక మా నాన్న అంటూ ఏటూరి నాగేంద్రరావు, కన్నప్రేమ కమ్మదనం అంటూ నగునూరి రాజన్న... నాన్న ఓ త్యాగి అంటూ అభిరాం.. తమ రథసారథిగా రామగిరి నరేష్.. జీవితంలో గెలువలేని ఓటమి అంచుల్లో అలసి శుష్కించిన తన శరీరాన్ని విడిచి అనంత లోకాలకేగిన బాటసారి మా బాపు అంటూ పాలడుగు రత్నాకర్ రావు; బాధ్యతల కావడి అంటూ గంగాపురం శ్రీనివాస్‌లు తమ కవితలకు జీవం పోశారు. నాన్నా నువ్వు లేవంటా రేమిటి? నా మాట, నడక, ఆలోచనల్లో నీవే ఉన్నావంటూ కాసర లక్ష్మీసరోజారెడ్డి, నాన్నా.. నీ చివరి యాత్రకు నన్ను ముఖ్య అతిథిని చేశావు అంటూ కడారి శ్రీనివాస్, కన్నబిడ్డల బాధ్యతల్ని ఇష్టంగా మోయడం తప్ప నిజంగా నాన్నకేమి తెలియదంటూ యు. లక్ష్మీనరసింహాగౌడ్, నువ్వో పూలతరువు అంటూ డి.నాగజ్యోతి శేఖర్, అమృత గనిగా స్వప్నకృష్ణ, చెరగని సంతకంగా పేర్కొంటూ గంభీరావుపేట యాదగిరిలు తమ నాన్నలను ఉన్నతంగా చిత్రించారు. నాన్నంటే ఓ గర్వం.. ఓ ధైర్యం.. ఓ నమ్మకం అన్నీ కలగలిసి నాకన్న తండ్రి అంటూ నాగా నూగూరి రాస్తే... నీ హృదయ పుస్తకం విప్పి చూస్తే... ప్రతి పేజీ మాతోనే నింపేస్తావంటూ మహ్మద్ అఫ్సర్ వలీసా, నువ్వెంత పాణం నీళ్లు చేసుకున్నవో ఇపుడు తెలిసొచ్చింది వనితారాణి పేర్కొన్నారు.

తన గూటిలోని పక్షుల కోసం నిరంతరం తపించిన నాన్న అడుగుజాడల్లోనే ఇప్పుడు నేను అంటూ బస్వ రాజ్‌కుమార్, మా నాన్న పురుషోత్తముడంటూ విశ్వైక, నువ్వే నా మార్గదర్శి అంటూ రమేష్ గోస్కుల రాశారు. నాన్న జ్ఞాపకాలు మదిలో మురిసినపుడు – మనసులో పుష్పాంజలి... కళ్లలో బాష్పాంజలి అంటూ చిలుకమర్రి అరుణకుమారి, నాలో రూపొందిన మూర్తిమత్వం నాన్నతోనే అంటూ బి.అతాయెరసూల్, నాన్న పనికెళ్లే సూరీడు.. కుటుంబ ప్రపంచంలో రేడు అంటూ రవీంద్ర సూరినామాల, అయ్యంటే ఇప్పుడు నేను రాయలేని బతుకు గీతం.. నే పాడలేని బతుకు పాట అంటూ తప్పెట ఓదయ్య, మా భవిష్యత్తుకై ఇంకిన నది అబ్బాజాన్ అంటూ షేక్ కరీముల్లా, మీ వెలకట్టలేని వ్యక్తిత్వం, సంస్కారాలే నాకు స్ఫూర్తి అంటూ మర్రి జయశ్రీ పేర్కొన్నారు.

బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం సర్వస్వం ధారవోసిన నాన్న అంటూ వురిముళ్ల సునంద; నా ఊహల రెక్కలకు తన ఆశయాల దారం కట్టిన మహనీయుడంటూ ఎమ్.జానకిరాం.. నాన్న నా అందమైన స్వప్నాల్ని మోసే కనురెప్ప అంటూ సాంబమూర్తి, వాడిపోని నవ్వుల నెలరాజు నాన్న అంటూ రమాదేవి బాలబోయిన... కలుపుగోలు తత్వానికి నిండైన రూపం అంటూ ఉప్పల పద్మ, బంగారు భవితకు బాటవేసిన మార్గదర్శి అంటూ జక్కు కృష్ణమూర్తి, నాన్న త్యాగధనులు అంటూ మద్దెల సరోజన, నాన్నా... నీవు జీవన సమరాంగాన అలుపెరుగని యోధుడివి అంటూ పోతగాని సత్యనారాయణ, నువ్వు దిద్దిన అక్షరాలతో నన్ను విజేతగా మలిచావు అంటూ ములుగు లక్ష్మీమైథిలి, ప్రేమతో మళ్లీ ఊపిరి పోసుకుని నా కొడుకై పుట్టావు నాన్నా అంటూ ముత్తె వెంకటేష్, నాన్న చవి చూసిన నానా అవస్థల్నీ మౌనంగా హత్తుకున్న నాన్న రుమాలును గుర్తు చేసుకుంటూ ఓలేటి శ్రీనివాస భాను, కనక మాణిక్యాలు లేకపోయినా పర్వా లేదు... దేశ చరిత్రలో దేశం కోసం నాన్న నువ్వు అమరుడ వయ్యావంటూ.. దేవరకొండ ప్రభావతి, నడిచే నారాయణుడు మా నాన్న అంటూ దుప్పటి రమేష్‌బాబు తమ కవితలను రాశారు.

గుట్టకు తలావు చేసి.. గంపెడు కష్టాలను నెత్తికెత్తుకున్న తెగారం అంటూ నాగిళ్ల రమేష్, వెన్నెల పరిమళంగా పెతోట సామి తమ నాన్నను ఉన్నతంగా ఆవిష్కరించారు.

మీ బిడ్డగా గర్వంగా మీ ఆశయాలను భుజనాకెత్తుకుంటానంటూ అవాసపురి అరుణశ్రీ అంటే.. బంధం అంటే బాధ్యతే కానీ బరువు కాదనే ఎరుకను మరువని మనిషి మా నాన్న అంటూ బండారు శంకర్ తమ కవితను రూపుదిద్దారు.

నిశ్శబ్దాన్ని మింగిన ఓంకారమై మహానదిని తలపై మోసిన మహా మునిగా మిగిలిన వజ్రముఖుడు అంటూ 'నాన్న' కవితా సంకలనం సంపాదకురాలు భానుశ్రీ కొత్వాల్ నాన్న పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు.

కంటిలో చెమ్మతో... గుండెలో అనంతమైన ప్రేమతో విశ్వప్రేమకు శ్రీకారమై కదిలాడంటూ భానుశ్రీ తమ నాన్నను గుర్తు చేసుకున్నారు. ఇలా ఈ సంకలనంలోని శతాధిక కవులు తమ నాన్నతో పెనవేసుకుని ఉన్న బంధాలను... అనుబంధాలను అక్షరాల్లో ఆవిష్కరించి.. కవితా సుమాల హారంగా తీర్చిదిద్దారు. 'నాన్న'పై ఓ చక్కని కవితా సంకలనాన్ని వెలువరించిన భానుశ్రీ కొత్వాల్‌కు... కవులకు.. కవయిత్రులకు అభినందనలు తెలియజేద్దాం.

పేజీలు : 201. వెల : రూ.190/-

**ప్రతులకు :** భానుశ్రీ కొత్వాల్
ప్లాట్ నెం.4, ఆదర్శనగర్ కాలనీ,
నల్గొండ – 508 001.
9866863913



– దాస్యం సేనాధిపతి
సెల్: 94405 25544

## రాకాసి అల..

శరదృతువు రాత్రుల్లో
వెండివెన్నెల పర్చుకుని
లోకం శాంతిగీతమాలపిస్తున్న
ప్రశాంత పరిస్థితుల్లో
పుడమితల్లి చల్లని ఒడిలో
సేదదీరుతున్న అంబుధికి
అశాంతిగీతానికి నిద్రపట్టక
ఏమి తోచక శ్వాసాడక
అచేతనంగా మూలుగుతుంది..
ప్రశాంతంగా ఉన్న కడలిలో
ఓ చిన్న కుదుపు
ఆటుపోటుల విన్యాసాలతో
సంతోషకేళిలో మునిగిఉన్న
అలల కలలపై ఓ రాకాసి అల
విరుచుకుపడి
విలయతాండవం చేస్తుంది..

సముద్ర గర్భం మధ్యలో జనించి
తీరాన్ని ముద్దాడాలనే
అలల సహజమైన కలల్ని
విచ్ఛిన్నం చేస్తూ
వాటిని మధ్యలోనే తుంచేసి
సంద్రం హృదయానికి
మానని రంధ్రం చేస్తూ
తనకు పుత్రశోకం మిగులుస్తుంది..

అది బినామియైనా,
సునామియైనా అలల
జీవితాల్ని బద్నాం చేస్తూ
నామరూపాల్లేకుండా చేయ
ప్రయత్నిస్తుంది
దానిదెబ్బకు కొన్ని అలలు
నడిసంద్రంలోనే నడ్డివిరిగి
ఒడ్డునపడలేక ఊపిరాడక
మధ్యలోనే మునకలేస్తే,
సముద్రపు ఒడ్డున చేరిన మిగిలిన
అలలు తమ కలల్ని ఏరుకుని
అందర్నీ చైతన్యపరిచి రాకసిఅలను
పట్టి బంధించే ఆత్మవిశ్వాసపు వలను
రూపొందించే ప్రయోగంలో
తలమునకలయ్యాయి..

కడలి ప్రశాంతతను తిరిగి
సొంతం చేసుకుంటుందా...?
కలల అలలు సాకారమౌతాయో..?
నిర్జీవరాకాసి అలల ఆశల వలలో
బందీ అవుతుందో..? లేదో..?
ఇక కాలమేసే వలనే నిర్ణయించాలి..?



–సర్ఫరాజ్ అన్వర్
9440981198

## మరక అద్దం పై లేదు

అద్దం తుడిచితే
ముఖం మీది మరక పోతుందా
ఇంతవరకు అద్దం బాగులేదను కున్నావు
నీ ముఖం సరిగ్గాకడుక్కుంటే సరిపోయేది
ఇంతవరకు ప్రపంచం బాగులేదనుకున్నావు
నీ నడక బాగుపరుచుకోలేకపోయావు
మనం మారితే చాలు
ఎదుటి వారిలో మార్పుకనబడుతుంది
చీకటి తిట్టుకుంటూ కూర్చుంటే ఎలా
ఒక చిన్న దివ్వె వెలిగించు
కనీసం నీ చుట్టూ వున్న చీకటిని తొలగించు
అందర్ని మార్చడానికి ప్రయత్నించడం కన్నా
నిన్ను నువ్వు మార్చుకుంటే
కొంత మనశ్శాంతి దొరుకుతుంది
ఇందమ్మా పుల్లగూర అంటే
ఇందమ్మా తీయగూర అనే ఒక సామెత వుంది
నువ్వు ఇతరులను గౌరవించి చూడు
నిన్ను ఇతరులు ఎంతగా గౌరవిస్తారో
తెలుస్తుంది
నిస్సహాయులకు సహాయం చేసి చూడు
నీతో ఎన్ని చేతులు కలుస్తాయో తెలుస్తుంది



-ఎస్ .ఎమ్ .షరీఫ్
9618045319

## మా పాఠశాల

మమతానురాగాల పొదరిల్లు
ప్రేమాను బంధాల హరివిల్లు
ఆప్యాయతా ఆనందాల చిరుజల్లు
మా పాఠశాల....

విజ్ఞాన నిధుల వేదశాల
వినోద ఉల్లాసాల పర్ణశాల
చిన్నారి కేరింతల బారశాల
మా పాఠశాల ...

భవితను నిర్దేశించే నిలయం
సరస్వతి నెలవున్న ఆలయం
చదువు,సభ్యతల మానవీయం
మా పాఠశాల....

చిరునవ్వులకు పూదోట
నడవడికలకు రాచబాట
క్రమశిక్షణకు కంచుకోట
మా పాఠశాల....

–కయ్యూరు బాలసుబ్రమణ్యం
9441791239

## అన్నీ కరోనా చావులేనా ??

కరోనా.. కరోనా... కరోనా...
దేశంలో మనుషులు –
యే రోగంతో పోయినా
కరోనా రోగమేనా....
హార్ట్ అటాక్ వచ్చిన
ఎయిడ్స్ వ్యాధి వచ్చిన
కిడ్నీలు చెడిపోయినా
కీళ్ల నొప్పులు వచ్చినా
కానీ రోగం వచ్చిన
కాలం తీరి చావొచ్చిన
కరోనా.... కరోనా...
కరోనా చావులేనా....?
సహజ మరణాలు రావా ?
సహజ మరణాలు లేవా ?
కరోనా వస్తేనే చావా ?
ఇదే కాలానికి పట్టిన దోషం

ఇప్పుడు...
ఆస్పత్రులకు ఇది అవకాశం..
కరోనా వ్యాధి తొలిదశలో
ఆస్పత్రులు మూతపడ్డాయి
ఆర్థికంగా వెనుకబడ్డాయి
ఏ వ్యాధితో మనుషులు
ఇప్పుడు ఆస్పత్రికి వస్తే
కరోనా వ్యాధి అంటగట్టి
లక్షలు లక్షలు దోచుకోవడమే
ప్రాణం ఉన్న లక్షలే
ప్రాణం పోయినా లక్షలే...
కరోనా వ్యాధి పేరుతో
డాక్టర్ల సంపాదన
లక్షల్లోకి చేరింది.
అవును కదా మరి !
దీపం ఉండగానే
ఇల్లు చక్కబెట్టుకోవాలి కదా!

ఇప్పుడు కరోనా రెండో దశలో
మనుషులను కడచూపు
లేకుండా కరోనా వ్యాధితో
కాటికి పంపాలి కదా...
ప్రాణాలతో చెలగాటం
ఆడితేనే కదా మరి
డబ్బుల వర్షం కురిసేది
ప్రాణం పోతే ఏం
పైసలు కావాలి.. మనిషికి.
దినదినం
ఎంత దిగ జారిపోతున్నారు మనుషులు.




–రస స్రవంతి & కావ్యసుధ
9247313488

## బదులు

పుట్టిన రోజు నాడు
కేకు ను కోసే బదులు
మొక్కై పూసి ఉంటే,
ఇల్లు కట్టేటపుడు
చెట్లను మొదలంటా తీసే బదులు
గదులను చిన్నగా చేసి ఉంటే,
భూమిని సంపాదించే యావతో
అడవుల్ని నరికే బదులు
ఆశను సగానికి కోసి ఉంటే,
అభివృద్ధిబాటను సిమెంటురోడ్డులతో
కొలిచే బదులు
వనాలపాటకు పునాదులు వేసి ఉంటే,
జీవన ప్రతి మలుపులో
ప్లాస్టిక్ బంధాన్ని
పెంచుకోడానికి బదులు
చెట్టుచుట్టరికాన్ని గట్టిగా కాసి ఉంటే,
ఆస్తులను అంతస్తులను
అంతంతగా పెంచుకునే బదులు
పచ్చని చూపులు పచ్చనినవ్వులు
అలవాటుగా మోసి ఉంటే..
మానవా!
నేడు కరోనా కాలరు ఎగరేసేది కాదు
ఓ మనిషీ!
నీ మెడ ఆక్సిజను సిలిండరును మోసేదీకాదు!!



–డా.కాసర్ల నరేశ్ రావు
9441406252

## పాలకులెవరైతేనేమి...

మీ ప్రతిష్ఠల ప్రతిబింబాలను
వేలాడుతున్న నిర్జీవదేహాలలో చూసుకోండి
మీ పాలనకవి నిలువుటద్దాలు.

మీ పాలన తీరు తెన్నులను
ఆ నిర్జీవదేహాలపై లిఖించుకొండి
మీ పాలనా చరిత్రను పాదిగే పొత్తాలవి.

మీ బూటకపు పాలనా చేష్టలను
నిర్జీవదేహాలతో అలంకరించి ఊరేగించుకొండి
మీ ముదునష్టపు పాలనకవి సజీవసాక్ష్యాలు.

ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోకుండా
నకిలీ పశ్చాత్తాపాలు ప్రకటించే
పాలకుల చెంపలపై చాచి కొట్టండి

వాస్తవాల చప్పుళ్ళు
ప్రపంచానికి వినిపించేలా.

మందు బిళ్ళలు దొరుకకనో
ఆక్సిజన్ అందకనో కాక
కాసిన్ని అన్నపు మెతుకులు దొరుకక
ఆకలితో మనుషులు జీవిడిస్తున్నప్పుడు
ప్రపంచానికి సంజీవని అందించామని
ధనిక రాష్ట్రంగా ఎదుగుతున్నామని
పుచ్చుమాటలు పలికే నాయకుల చెంపలపై
మళ్ళీ మళ్ళీ చాచి కొట్టండి.

పాలకులెవరైతేనేమి....
ప్రజలపట్ల పట్టింపులేనపుడు.
(కరోనా కాలంలో ఆకలితో కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకుంటున్నందుకు స్పందనగా...)



-దిలీప్.వి
8464030808

## వైద్యము నాడు -నేడు

వినండి వినండి జనులారా
ఈ సత్యము వినండి జనులారా
చిత్రవిచిత్రం జరుగుచున్నది
మేలుకొనండి జనులారా.

వైద్యుడు అంటే ప్రాణదాత అని
పెద్దలు అన్నారానాడు
ప్రాణమంటె మరి లెక్కే లేదు
వైద్యులందరికి ఈనాడు

నాడీ చూసి రోగమేమిటో
చెప్పిరి వైద్యులు ఆనాడు
టెస్టులు ఎన్నో చేసి రోగులను
లూటీ చేసిరీనాడు.

ప్రాణము నిలపడమేలక్ష్యమ్మని వైద్యులు
అన్నారానాడు
వ్యాపారమ్మే పరమార్థమని
డబ్బులు గుంజేరీనాడు

మందులతోనే రోగాలన్నీ
నయమును చేసేరానాడు
సర్జరి లేని రోగములేదు
ఆసుపత్రులలో ఈనాడు

మంత్రసానులే ఇళ్ళల్లోన
పురుడును పోసేరానాడు
డెలివరి అంటే సిజేరియన్లు
మామూలైనవి ఈనాడు.

చావుకు దగ్గరకెళ్ళినవారిని
బతికించారు ఆనాడు
ఐసియు లో శవాలనుంచి
లక్షలు గుంజేరీనాడు.

మానవత్వమే తమ ధర్మమ్మని
వైద్యము చేసారానాడు
మానవత్వము ఎలా వుంటదో
తెలియదు వైద్యులకీనాడు.

ఆరోగ్యమ్మే మహాభాగ్యమని
పెద్దలు చెప్పారానాడు
సిరిసంపదలే జీవితమంటూ
పరుగులు తీసేరీనాడు.



-బండిరాజుల శంకర్
9948050608

## పిడుగుల వాన

ఉరుముల వాన కురియంగా
మెరుపులు ఎన్నో మేరవంగా
పిడుగులు పడును జాగ్రత్త
చెట్ల కింద అసలే ఉండొద్దు.

వేసవి కాలమందున కురిసే
అకాల వర్షాలెప్పుడైనా
ప్రమాదాలను తెస్తాయి
అపార నష్టం కలిగిస్తాయి

పశువుల నెన్నో చంపేటి మనుషులనే చంపేటి
ఆస్తులు దగ్ధము చేసేటి
పిడుగుల వానలు వద్దే వద్దు.



–పెండోట వెంకటేశ్వర్లు,
9440524546.

## ఓ మానవ.. ఇంకా మారవా...!!

నీకుం నచ్చేలా ఉంటూ
నీ మనసు మెచ్చింది చేస్తూ
ఇంత నిర్లక్ష్యంగా మెలుగుతూ
ఎన్నాళ్లు జీవనం సాగిస్తావ్...
ప్రకృతిని అన్టచ్చేబుల్ చేసి
వికృత పోకడలు పోతూ
కృత్రిమ అలవాట్లతో
విషతుల్యం చేసావ్....
ఇంకా నీ యాదిలో పొద్దుపొడుపును చూడక
ఎన్నోద్దులు అయ్యిందో
ఎండ పొద్దు తాకని పెయ్యిని
ఎన్ని రోగాలు గావు పట్టిస్తయో....
కూర్చున్న చెట్టు కొమ్మనే
నరికేసుకునే తెలివి తెచ్చుకున్నావ్....
అంటీ ముట్టనట్టు మెలుగుతూ
ప్రకృతిని చెల్లని రూపాయి చేసి
టచ్ మీ నాట్ గాం దూరం దూరం
ఉంచుతూ ఇపుడు అనుభవిస్తున్నావ్....
సహజ వనరుల్ని అసహజం చేస్తూ
ముట్టుకుంటేనే కాదు
ఊపిరి తీసుకోవాలన్నా విలవిల్లాడాల్సిన
రోజుల్ని కొని తెచ్చుకున్నావ్...
అందుకే ఇకనైనా ప్రకృతిని
గుండెకు హత్తుకోవాలి
సహజ జీవనంతో సావాసం చెయ్యాలి
అపుడే ఏ క్రిములు
జీవజాతుల కీడును కాంక్షించవు
మారాలి ఇకనైనా మానవా
ఇంత అనుభవిస్తూ ఇంకా
నీ కృత్రిమ అసహజ
అలవాట్లు మానవా..!



–మంచికట్ల లక్ష్మణ్
9494800112

## అగ్రజుడు!

ఎవరి జోలికి పోనివాడు
ఇంకెవరి ముందర జోలె పట్టనివాడు
ఒకరి కష్టం తిననివాడు వాడు!
మరొకరిని కష్టపెట్టనివాడు!!

ప్రతి అంగుళం నేలను చెమటతో
తడి చేస్తాడు
ప్రతికూల పరిస్థితులను పట్టుదలతో తుడిచేస్తాడు
పంటపొలాలను ప్రాణప్రదంగా పదిలపరుస్తాడు
పంటఫలాలను ప్రజలకందించి ప్రాణభిక్ష పెడతాడు!

పగలంతా సూర్యునితో సహవాసం
రాతిరైతే చందమామతో పరిహాసం
ఆరుబుతువులూ ఆశ్రమం చెంతనే
ఆయలు ఛాయలు ఆవిరై!
ఆనందం రవంతనే!!

బతకడానికి బుక్కెడు బువ్వ
కట్టడానికి మూరెడు బట్ట
వీటికోసమేనా వెంపర్లాట?
కానేకాదు!వాని దేవులాట!!

వృత్తిధర్మం నిర్వర్తించే నిమిత్తం!
రైతుజన్మ సార్థకత వినిమయత్వం!
ప్రతిఫలాపేక్ష లేని పరోపకారం!
పంటచేను పరాయిపాలైతే ప్రాణమే పరిత్యాగం!!

మానవ మనుగడ కోసం నిరంతరం శ్రమించే కర్మవీరుడు!
పర్యావరణ సంరక్షణ సంకల్పం చెప్పుకొనే పాండవ అగ్రజుడు!
మరుగుజ్జుల మధ్య మహాకాయుడు!
ప్రజాసంక్షేమార్థం పునరుత్థానంచెందే ఫీనిక్స్ పక్షి!వాడు!



–కరిపె రాజ్ కుమార్
8125144729

## నానీలు

చెరువులోగుడ్డులు
ఉతుకుతూన్నాడు
కుల గజ్జి
వదిలిపోతుందేమో!

తొలకరి వర్షం
కురిసింది
రైతుల ఆశలు
మొలకెత్తాయి

కన్నీళ్లు సముద్రం
రెండు ఒకటే
ఎంత ఉప్పొంగిన
తరగనివి



–చాపలమహేందర్
9949864152

## నిరంతర కృషీవలుడు

అనునిత్యం నింగిని..
నేలను నమ్ముకుని
పనిలో అకుంఠిత
దీక్షా కృషివలుడు రైతన్న!
మట్టితో దోస్తీ కడుతూ
కష్టాన్ని నమ్ముకుని
సమాజ హితం కోసం
ఆత్మ అభిమానంతో
సంసారపు బ్రతుకుల నావను
కడలి కష్టాలకు ఎదురెళ్ళుతాడు
సమాజ శ్రేయస్సు కోసం
పాటుపడుతున్న మన పాలిటి
ఆపన్న హస్తమైన అన్నదాత..!
చీకటికి సైతం భయపడక
సూర్యుడు ప్రసరించే కిరణాల
ఎండలకు ఎదురునిలిచి
కాలంతో కష్టాల పరుగులను తీస్తూ
ముసురుకునే మేఘాల కోసం
కళ్ళల్లో వత్తులు వేసుకుని
ఆశగా...
చినుకుల వర్షపు జల్లులా కోసం
గంపెడు ఆశలను
ఆశయంగా మలుచుకుని
ఆరాట పడుతుంటాడు
ఆ మట్టి మనిషి..!!
కర్షక యోధుడి రక్తాన్ని
చెమట చుక్కలుగా మారితేనే...
పుడమితల్లి హృదయం పులకించి
అన్నదాతల ఆరాటం
ఫలవంతమైయ్యేది..!!
ఈ ధరణి పై విత్తులను నాటి
కంటికి రెప్పలా మొక్కలను పెంచి
సిరుల పంటలను పండించి
ఈ భూగోళం పై ఆకలి కోసం
అలమటిస్తున్న కడుపులకు
ఆకలిని తీర్చే చల్లని బువ్వ
మెతుకుల మంచు పర్వతమే
రక్షక కర్షకుడు..!!
రైతన్న అందరి హృదయాల్లో
రారాజులా.. చంద్రుడు వలె..
నక్షత్రాల మెతుకులై అక్కున చేరి
వెండి వెన్నెలలను కురిపిస్తాడు..!!



–కొలిపాక శ్రీనివాస్
9866514972

## నానీలు

ఇప్పుడు ఎక్కడా
రణగొణ ధ్వనులు లేవు
కరోనా
నిశ్శబ్ద యుద్ధం తప్ప.

చెత్త శుభ్రత
స్వచ్ఛభారత్ కాదు
సామాజిక దూరమే
స్వచ్ఛ భారత్ .

ఇంట్లో
అందరూ పిల్లులే
వీధిలో కరోనా పులులు
తిరుగుతున్నాయి.

పిల్ల తెమ్మెర
కావాలంటే బహుపరాక్
బైటంతా
కరోనా గాలులే



–కయ్యూరు బాలసుబ్రమణ్యం
7780277240

# చిలక పలుకులు



-ఆరవేటి రాజకుమార్
9494939593

**దైవము**

ఆదిదైవము గణేశుని పూజించు
ఆపదలు ఆతడే తొలగించు
సమస్తభారము దైవముపై వుంచు
కార్యము నిర్విఘ్నముగా జరిపించు

**సృష్టి**

అమ్మ మనకు ఆదిదైవము
సృష్టికి అమ్మయే మూలము
బిడ్డకు అమ్మఒడే స్వర్గము
పూజించుము అమ్మను నిత్యము

**విశ్వము**

విశ్వంలో సూర్యుడువోలే
తండ్రి ప్రేమకిరణం పంచు
ఎండలోని వృక్షమువోలె
కుటుంబానికి నీడ పంచు

**అనంతము**

ఈ అనంత విశ్వంలో గురువు
జ్ఞానఫలాలనిచ్చు తరువు
జ్ఞానాంబృతం పంచు మధువు
విద్యా జ్ఞానంతో నీవు మెరువు

**అగ్ని**

దేవుడి గుడిలో హారతి
యజ్ఞంలో సమిదల ఆహుతి
కాలము తీరాక ఆఖరి చితి
మూడింటి అగ్నిగుణం ఒకటేమరి.

**వాయువు**

పచ్చని పొలాలలోని పైరుగాలి
పిల్లలను నిద్రబుచ్చే చిరుగాలి
లోకాన్ని భయపెట్టే పెనుగాలి
వాయుదేవుని గుణంబులివి.

**నీరు**

జలమే జీవజగతికి మూలాధారము.
జలమే లేకుంటే బ్రతుకే అయోమయము.
ప్రతిఇంటా ఇంకుడుగుంతలు తవ్వేద్దాము.
భూగర్భ జలసిరిని పెంచుకుందాము.

**నింగి**

నింగిపై మదిమబ్బుల వెనుక
దాగిన బాధల మేఘమా
తనివితీరా నువ్వు వర్షించిక
మాతో నీబరువు పంచుకోనుమా.

**నేల**

వరుణుడు కరుణించి వర్షించగా
నేలమ్మ పచ్చని చీర కట్టినట్టుగా
పైరులన్ని సిరి పంటలు పండగా
రైతన్న మదిలో ఆనందం నిండేగా.

**ప్రకృతి**

ప్రకృతి అందాలను ఆరబోసింది
ఆస్వాదించి పరవశము కమ్మంది
ప్రేమించిన ప్రగతిగలుగునంది
నాశనంజేస్తే వినాశనమేయంది.

**వినాశనము**

ప్రకృతి తనఒడిలో సేదతీరమంది.
అమ్మ ప్రేమవలే హాయిని పంచుతానంది.
ధరణి మేలుకోరి కీడు చేయకంది
విస్మరిస్తే వినాశనమేయంది

**అద్భుతం**

ఆకాశాన విరిసిన నక్షత్ర పూవులు
నేలపై చిన్నవిత్తు అగు మహావృక్షాలు.
సూర్యచంద్ర కిరణాల క్రాంతి శోభలు
దైవము సృష్టించిన గొప్ప అద్భుతాలు.

**వరము**

ఆవిరిగా నింగిచేరి మేఘమగుదును
చినుకులా భువిచేరి నేల తడిపెదను
పైరులకు పచ్చని చీరకట్టెదను
రైతన్నకు వరమై ధైర్యంనింపెదను.

**ఆలోచనాహద్దులు**

ఊహాల పల్లకిలో తేలే చిలుకమ్మా.
ఆశలవలయంలో చిక్కుకోకమ్మా.
ఆలోచనలతో అడుగులు వేయమ్మా.
ఆత్మాభిమానం నీవెన్నడు వదులుకోకమ్మా.

**ఆకాశం అనంతం**

ఆకాశ వీధిలో అనంత తారలు
పుత్తడివోలె మిలమిలా మెరుస్తూ
చీకటిలో అగుపించే, ఆ నక్షత్రాలు
నిశాసతి చుక్కలచీర కట్టినట్లు

**మనోనేత్రం తెరువు**

మనకు విద్యనేర్పు గురువు.
జ్ఞానాన్ని అందించే తరువు.
మనో జ్ఞాననేత్రం తెరువు
ఆతడే దైవమనెదవు నీవు

**మెరుపు విరుపు**

బాధల బడబాగ్నితో
దహించుకు పోయే జీవుడికి
మతిమరుపను ఔషధముతో
విరుపుజేయు బాధలను.

**బుద్ధిచేత గొప్ప**

విద్యలెన్ని నేర్చిన కాదు విజ్ఞాని
అహంకారమున్నా అగును అజ్ఞాని
అహము వీడిన అగును సుజ్ఞాని
బుద్ధిచేత అగుదువు మహాజ్ఞాని

**విపత్తు**

సజ్జన సాంగత్య మొందిన
మనిషికి యశస్సు కలుగు
దుర్జన స్నేహ మొందిన
మనిషికి విపత్తు సృష్టించు

**త్యాగము**

తరువు ఎండనుంటూ నీడనిచ్చును
దీపము కాలుతూ వెలుగు పంచును
నదులు ప్రవహిస్తూ దాహంబు దీర్చును
ఇవి త్యాగానికి ప్రతీకగా నిలుచును.

**మనసు**

మంచివాని మనసు మానవత్వముగోరు.
చెడ్డవాని మనసు గోరుజెడును.
పాలుబోసిన పాము నిన్ను బలిగోరు.
ఉప్పుదిన్న శునకము నీ మేలు గోరును.

**హృదయం**

మనహృదయమవ్వాలి
విరిసిన సుగంధ పుష్పము
జగతికి పంచాలి
మానవత్వ సుగంధము

**కల చెదిరింది**

కల చెదిరిందని నీవు
కలవర పడకెప్పుడు
ఒక్కసారిగా విజయాలు రావు
ప్రయత్నమాపకు నీవెప్పుడు

**కల చెదిరింది**

నీలోని కళను కళగా గౌరవించు
పదిమంది మేలుకై ఉపయోగించు
దైవము నీకిచ్చెనని సంతోషించు
నీకళను భావితరాలకు అందించు.

**చైతన్యము**

మదిలో భావాలను
సాహిత్యంతో సృజించు.
జగతి జనులను
చైతన్యము పరుచు

**విచిత్రంచూడు**

బొమ్మను దైవంగా కొలిచి
నైవేద్యము పెట్టెదరు జనులు.
అమ్మ దైవమని మరచి
అన్నము పెట్టరు మూర్ఖులు.

**విరోధి**

పుట్టుకతోనే ఎవ్వరు కారు విరోధి.
పరిస్థితులు సృష్టించును విరోధిని.
మనప్రవర్తన కాగూడదు విరోధి.
మనం సంపాదించు కోవాలి మంచి మిత్రుడిని.

**మిత్రుడు కావ్యం**

జీవిత సంద్రంలో అనేక
ఆటుపోట్లు ఎదురవును
హితబోధజేయు ఒక
మిత్రుడే మహాకావ్యమగును

**శ్వాసనిశబ్దం**

ఆశలలో చిక్కుకున్న మనసా
శ్వాస నిశ్శబ్దమైన అంత్యవేల
నీవెంట ఏవిరావు తెలుసా
గ్రహించి జీవించ ధన్యమగు

**ప్రాణం పరిధి**

ఊపిరున్నంత వరకే ప్రాణం పరిధి.
శ్వాస వున్నంత వరకే దాని గతి
ప్రాణంఖరీదు తెలుసుకోవడం మనవిధి.
లేకపోతే కుటుంబజీవితం అదోగతి.

**అంతరాత్మ**

ప్రతి జీవిలోనూ వుండే దేవుని అంశ ఆత్మ
కులమతవర్గ భేదాలు వుండనిది.
అంతర్లీనంగా ఉండే ఈ అంతరాత్మ తప్పొప్పులను జూపి
సన్మార్గం నేర్పు వారధి.

**చదువులు**

విలువలు గల చదువేకదా
మనిషికి జ్ఞానసంపదలు
విలువలు నేర్పు గురువులే కదా
వెలుగు పంచే జ్ఞానదీపికలు

**పదవి**

అర్హత యున్న వానికి
అధికారము కట్టబెట్టిన
చేయు తగున్యాయం పదవికి
జరుగు జగతికి మంచి

**అందము**

మనిషి అందము కంటెను
మనసు అందము ముఖ్యము.
స్వార్థపరత కంటెను
మానవత్వము ముఖ్యము.

**ఆనందము**

ధనము యెంత యుండిన
ప్రశాంతత ముఖ్యము.
ఆనందము లేకుండిన
బ్రతుకే అగును శూన్యము.

**ఉద్యోగం**

విద్య కేవలము ఉద్యోగం కోసం కాదు.
జీవిత సాగరాన ఎదురీదడం కోసము.
ఉద్యోగం కేవలము సంపాదన కోసం కాదు.
నీలోని సామర్థ్యం జగతి మంచి కోసము.

**వ్యాపారం**

విద్య వ్యాపారమైన
విలువలు ఏల నేర్పును.
వైద్యము వ్యాపారమైన
రోగము యేల తగ్గును.

**ప్రేమ**

అమ్మపంచు బిడ్డకు తియ్యని అమృత ప్రేమ.
ప్రేమికుల హృదయ లయల స్వరము ప్రేమ.
జాబిలి కురిపించు వెన్నెలఝురి ప్రేమ.
మేఘము నేలను తడిపే సిరివర్షం ప్రేమ.

**స్నేహం**

జగతిన స్నేహమన్నది
దేవుడిచ్చిన వరము ఇది.
తేనెవోలె తియ్యనిది.
వెన్నెలవంటి చల్లనిది.

**మౌనం**

మౌనం వెనుక దాగిన మనోవేదన
పెదవిదాటక పోతే మనసు దహించును.
నీమదిలో రగిలే జ్వాలావేదన
నలుగురితో చెప్పుకున్న చల్లారును

**వివాహం**

స్వర్గంలో దేవుడు వేసిన బంధము.
ఇలలో జరిగే అంగరంగ వైభవము.
ముచ్చటగా ఏర్పడే మాడుముళ్ల బంధము.
రెండు మనసులు కలుపే వివాహబంధము.

**మాట**

మాట మృదువు గున్న మనసు రంజించును.
మాట కఠినమైన మనసు విరుగు.
మనిషి గౌరవంబుమాటచేత పెరుగును.
ఆచరించి నీవు అందే నెక్కు.

**ఐశ్వర్యము**

విద్య చేత మనిషి వివేకంబు నొందును
విద్య లేని యడల విలువ తరుగు
విద్య జగతి కిచ్చు వెలుగు ఐశ్వరంబును
విద్య నేర్చి జగతి వెలుగు నింపు

**సేద్యము**

అవని కవులు జేయు అక్షర సేద్యంబుచే
పుడమి తెలుగు వనము పులకరించె
తెలుగు పరిమళించె తెలుగు కవులచే
దేశ భాష లందు తెలుగు వెలుగు.

**తరువు**

తరువు నీడ నిచ్చు తాను ఎండనుంటు.
తరువు ఫలము లిచ్చు తాను తినక.
పరుల నేర్పు తరువు పరోపకారమంటు
ఆచరించు నీవు పరుల కొరకు

**గురువు**

అజ్ఞాన నిశి బాపు అరుణ కాంతి గురువు.
వెలుగు పంచి జగతి వెలుగు నింపు.
భువి యందు వెలిసే భగవత్స్వరూపంవు.
భక్తితోడ విద్యనభ్యసించు.

**చెరువులు**

ఆకాశ గంగ అవని పై చేరగా
పరవశించి నదులు పొంగి పొరలు
పుడమి నందు విత్తు మొలకెత్తుగా
రైతు సంతసించు పుడమి పులకరించు.

**భక్తి**

జన్మభూమిపై దేశ భక్తి వుండాలి.
పెద్దలపట్ల భయభక్తులు వుండాలి.
తల్లిదండ్రులపై దైవ భక్తి వుండాలి.
గురువుపై గౌరవప్రద భక్తి వుండాలి.

**అభిమానము**

ప్రతిమనిషికి వుండాలి ఆత్మాభిమానము.
ప్రతి మనిషికివ్వాలి గౌరవము.
మనిషిలో వుండాలి దేశభక్తి భావము.
కవి తెలియజేయు మనోభావము.

**కుటుంబం**

ఉత్తమమైనది ఉమ్మడి కుటుంబము.
వద్దు మనకు వ్యష్టి కుటుంబము.
కలిసి ఉంటే కలదు సుఖము.
విడిపోతే ఒంటరవును జీవితము.

**ఐక్యత**

ఐదు వేళ్ళు కలిస్తే పిడికిడి అవుతుంది.
కష్టాన్ని ఎదురించే ఆత్మస్థైర్యం నింపుతుంది.
ఐక్యతతో సాగిపో విజయం వరిస్తుంది.
అనైఖ్యతే అపజయాన్ని చూపుతుంది.

**సెలయేరు**

అందమైన సెలయేటి గలగలలు
వినసొంపైన మువ్వ సవ్వడులు.
ఆహ్లాద పైరేచే వాటి తరంగాలు
మదిలో విరిసేను ఆనందల హరివిల్లు.

**ఓదార్పు**

నిశితో కప్పబడిన జగతికి
రవి కిరణం వెలుగు నిచ్చును.
కష్టాలలో కొట్టు మిట్టాడే జగతికి
ఓదార్పే ఎంతో ధైర్యమిచ్చును.

**కవిత్వం**

కవి మదిలోని భావ తరంగాలు
కవిత్వమై పరవళ్ళు ద్రొక్కగా
వికసించె ఎన్నో కావ్యపుష్పాలు
గుభాళించె తెలుగు పరిమళాలు

**శిల్పము**

సమ్మెట పోట్లకు తట్టుకుంటేనే
శిల శిల్పము అగును.
కష్టాలను ఎదురు కుంటేనే
మనిషి మనీషి అగును.

**స్వదేశం**

భాష లెన్ని నేర్చిన
మాతృ భాష మరువకు
విదేశాన ప్రతిభ జూపిన
స్వదేశాన్ని మాత్రం మరువకు

**విదేశం**

విదేశాలలో విద్యలెన్ని నేర్చినను
ఓనమాలు నేర్పిన జన్మభూమి మరువకు.
నీ విజ్ఞాన మంతయును
స్వదేశాభివృద్ధికై ఉపయోగించుము.

**అమ్మ**

హృదయ కోవెల గుడిలో
పలికే మధుర స్వరం అమ్మ.
వరతనూజ జీవితంలో
వెలుగు పంచు దీపము అమ్మ.

**నిరీక్షణ**

నీ మధుర పలుకులలో
నా నిరీక్షణ ఫలించునా.
నీ హృదయ పద్మంలో
కాస్త చోటుదొరుకునా .

**పరీక్ష**

జీవిత సాగారాన ఎదురీదడం నేర్చుకో
గమ్యాన్ని చేరుటకై అలుపెరగ సాగిపో
ఎదిరైయ్యే పరీక్షలతో పోరాటం నేర్చుకో
జీవిత రణరంగలో విజయుడవై చేరిపో

**ఆవేదన**

మేఘమా నీ మదిలోని ఆవేదన
వర్షమై నాతో పంచుకొనుము.
నా ప్రాణమా నీ మనోవేదన
మనసువిప్పి నాతో చెప్పుకొనుము.

**మలయ మారుతం**

మధుర భావ మలయమారుతాలు
కవిభావ మదిని తాకగా
వికసించిన కావ్య పుష్పాలు
జగతి సీమలో గుభాలించునుగా.

**కౌముది**

మదనజాబిలి కౌముది ఝురిలో
వికసించెను రతి కలువపుష్పాలు
ప్రతిరేయి మోహపు ఎదురు చూపులో
మదిహాయిని సంతరించు కొనెను.

**పవనం**

మనిషి కష్టాల మండుటెండలో
స్ఫూర్తినిచ్చు మాటలే చల్లని పవనమగు.
కెరటంలా ఉప్పొంగే ఆలోచనలలో
వెతికే ప్రయత్నాలే విజయ మార్గమగు.

**పరిమళం**

తెలుగు కావ్య పరిమళాలు
జగతికి విలువలు నేర్పును.
తెలుగుభాష లోని తేనెపలుకులు
జనులకు నీతి నేర్పును

**ప్రణవం**

ప్రణవనాదమగును
అమ్మ అనెడిమాట.
దీర్ఘాయువు నిచ్చును
అమ్మపాడు జోల పాట.

**ప్రణయం**

జంట స్వరములు కలిసిన
ప్రణయరాగం పుడుతుంది.
రెండు మనసులు కలిసిన
మది ప్రణయ గీతం పాడుతుంది.

**పరిణయం**

స్వర్గంలో నిర్ణయించు బంధము.
ఇలలో జరుగు పరిణయము.
దైవము ఆశీస్సుల బంధము.
ఆనంద జీవితమగు కలకాలము.

**జ్ఞాపకాలు**

మానవజీవిత గమనంలో
పరిచయమగు మజిలీ లెన్నో.
ప్రతి మజిలీపరిచయంలో
మరుపురాని జ్ఞాపకాలు ఎన్నో.

**మంగళసూత్రము**

మంగళ ప్రదమైన వివాహ బంధము.
రెండు హృదయాలను ఒక్కటి చేయును.
వరుడు కట్టిన మంగళ సూత్రము
వధువుకు కలిగించు నిత్య సౌభాగ్యము.

**తలంబ్రాలు**

వధూవరులు తలపై తలంబ్రాలు.
దీవించెదరు ముక్కోటి దేవతలు.
కలిగించును సకల భోగభాగ్యాలు.
ఉండును నిండు నూరేళ్లు సుఖసంతోషాలు.

**సాన్నిహిత్యం**

సజ్జనుల తోడ సానిహిత్యము వున్న
మంచి జరుగు మనకు మహిలోన నెప్పుడు.
దుర్జనుల తోడ స్నేహ బంధమున్న
కీడు మనకు జరుగు మరువకెపుడు

**మరీచిక**

గమ్యం చూపని ఊహలు
పేకగోడల్లా కూలిపోవును.
మదిలోని ఆశలప్రవాహాలు
తుదకు మరిచికలు అగును.

**తామసి**

కష్టాల తామసిలో ఆశలు మునిగినా
జడవకు ప్రభాత వెలుగు వచ్చువరకు.
అమృతాన్వేషణ సమయంలో విషం వచ్చినా
పట్టుదలతో అమృతం సాధించగలవు.

**ఉషస్సు**

కవిమదిన ఉదయించే
అత్యద్భుత కవనము.
జగతిని జాగృతపరచే
ఉషస్సు తేజో కిరణము.

**తారక**

విశ్వమాత జగజ్జనని నుదిటిపై
జాబిలి తిలకమై శోభిల్లగా.
తారకలన్ని అమ్మ సిగపై
కుసుమ మాలగా చేరెనుగా.

**సంధ్య**

తొలి సంధ్యాకిరణం తగలగానే
వికసించే హృదయకమలం.
జాబిలి కౌముది సోకగానే
పరవశించే కలువ అంతరంగం.

**వ్యత్యాసం**

బ్రహ్మ సృష్టిలో అందరూ సమానము.
భువిపై చేరిన మనుషులకేల వ్యత్యాసం.
కులమతాలు , ధనిక వర్గాల బేధము.
లేనినాడు అగును భువి సత్యయుగం.(79)

**అనురాగం**

కలిసి వుంటే కలదు ఆనందము.
ఉమ్మడి కుటుంబంలో వుండు నిత్య సంతోషము.
ప్రేమానురాగాలు తొణుకు ప్రదేశము.
అగును గృహమే స్వర్గధామము.

**అభియోగం**

ప్రతి మనిషికి ఉంటుంది ఆత్మాభిమానము.
ముందు వెనుక ఆలోచించకుండా,
వేయారాదు మనుషులపై అభియోగము.
మంచి మనిషిని కూడా కలిగించు విఘాతం.

**అవమానము**

పెంచు కోకు ఎవ్వరిపై అనుమానము.
కళ్ళతో చూసినది కూడా అగును అసత్యము.
అనుమానమే అగును పెను భూతము.
అది కాల్చును నిన్ను అనుక్షణము.

**ఆత్మగౌరవం**

ప్రతి మనిషికి వుండాలి ఆత్మ విశ్వాసము.
అది చేర్చును మనిషిని కీర్తి శిఖరము.
ప్రతివ్యక్తికి వుండాలి ఆత్మగౌరవము.
అందుకోగలడు ఉన్నత స్థానము.

**అంతఃపురము**

జాషువా గారు 'గిజిగాడు' రచనలో
అద్భుతంగా వర్ణించె గూడు నిర్మాణము.
గిజిగాడు టూగుట్టుయ్యేల అంతఃపురములో
కట్టుకునే రాణీరాజావాసము.

**శిఖరం**

నాన్న శిఖరములా ఉన్నతుడు.
వెన్నెల వంటి తెల్లని హృదయుడు.
కన్న బిడ్డలకు పున్నమి చంద్రుడు.
కుటుంబానికై కరిగే దీపములానుండు

**పద్మవ్యూహం**

మానవ జీవిత గమనంలో
ప్రతి ఘట్టం ఓ పద్మవ్యూహం.
విజయం సాధించడములో
చూపాలి నీ శక్తి సామర్థ్యము.

**శ్రీమతి**

సుమతి గల శ్రీమతి ఇంటనుండిన
సిరిసంపదలు పెరుగును.
కుమతి గల శ్రీమతి ఇంటనుండిన
కలహాలే చిరకాలము ఉండును.

**మానసము**

గురువు చెప్పిన మాట విస్మరించకు
దైవమని మానసమున నిత్యము స్మరించు.
బ్రతుకుబాట జూపి వెలుగు నింపు నీకు
నిస్వార్థ హృదయుడు గురువని గ్రహించు.

**విచక్షణ**

కోపము మనిషిని దహించును.
విచక్షణ కోల్పోయేలా చేయును.
శాంతము సర్వరక్షకముగా ఉండును.
విచక్షణతో నిన్ను నడిపించును.

**వివక్ష**

అమ్మాయి లక్ష్మి స్వరూపము.
అనింటిలో అబ్బాయిలతో సమానము.
ఆడ మగ అని వివక్షత చూపకుము.
అన్నింటిలో ఇద్దరూ సమానము.

**భిక్ష**

ఆడవారిపై అగాయిత్యాలు.
అసురులుగా ప్రవర్తించే కామాంధులు.
వావి వరుసలు మరచిన జంతువులు.
పెట్టకూడదు క్షమాభిక్ష అస్సలు.

**హోమము**

ప్రపంచమంతా 1దైవ నిర్మితము.
దేశాలన్నీ పాటించాలి శాంతిమార్గము.
జరపకూడదు మారణహోమము.
ఇచ్చిపుచ్చు కోవాలి సహాయ సహకారము.

**అగ్నిగుండం**

మానవ జీవన పయనాన
ఆవేదనే అగ్నిగుండమగును.
కష్టాలను సైతం ఇష్టంగా మలుచుకొనిన
జీవితమే ఆనందమయమగును.

**నాతి చరామి**

పెళ్ళినాడు చేసిన ప్రమాణమును.
మరువ రాదు వరుడు తానెపుడు.
నాతిచరామి అనెడి అర్థమును
తెలుసుకొని ఆచరించాలి చిరకాలము.

**మానవత్వము**

మానవత్వము మరుగున పడిపోయే.
మనిషిలో రాక్షతత్వము పెరిగిపోయే.
ధర్మాధర్మ విచక్షణా జ్ఞానం లేకపాయే.
జరుగుతున్నదంతా కలియుగము మాయే.

**మృగము**

సృష్టిలోని జీవరాశులకెల్లను
ఉత్తమమైనది మానవజన్మము.
జీవించే వావి వరుసలు లేకుండను
దిగజారే మనిషి మృగము కన్న హీనము.

**హరిణము**

చెంగు చెంగున గెంతులేస్తూ
అందమైన హరిణము.
చిరునవ్వులు చిందిస్తూ
చూపరులకు కనువిందు చేయును.

**హరితము**

చినుకు చినుకు పడగా
అవని హరితమాయేను .
సిరి పంటలు పండగా
జగతి ఆకలి తీరును.

**తుషారము**

ప్రతములపై తుషార బిందువులు
రవికిరణ శోభతో
అగుపించే రంగుల రత్నాలు.
ఉషోదయ వేళలో.

**శ్రావణ మేఘం**

శ్రావణ మేఘపు చినుకులతో
ఆకాశగంగ పుడమిని చేరగా
వరాల జలసిరి గలగలతో
పుడమిన విత్తు మొలకలెత్తే

**గోదావరి**

గోదావరి పరవళ్ళ గలగలలు
పండించును ధాన్యసిరులు.
సకల కోటి జీవరాశులు
పావనము జేయు ఝురులు.

## విముక్తి ఎప్పుడు ?

ఈ జీవన సంద్రంలో
అడుగడుగునా ....
ఎదురయ్యే
ఒడిదుడుకులు
సుఖదుఃఖాలు,
ఆనంద సాగరాలు
ఎన్నో ఎన్నెన్నో....
సమస్యా వలయాలు
మనిషిని చుట్టుముట్టి
మనోవేదనకు గురి చేస్తాయి,
సమాజంలో అడుగడుగునా
రాళ్లు రువ్వే వాళ్లే గానీ
చేయూత నిచ్చేవాళ్ళు ఏరి?
పొట్టకూటికోసం ప్రాకులాడే
పేదలకు విముక్తి కానరాక
పోవటం శోచనీయం,
డిగ్రీలు చేత పట్టి రోడ్లు పట్టి
తిరుగుతున్న యువతకు
నిరుద్యోగ విముక్తి ఎప్పుడు?
వృత్తిరీత్యా మహిళలు
ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లోఎదుర్కొం
టున్న లైంగికవేధింపులకు విముక్తి ఎప్పుడు?
సమాజంలో .....
మహిళలపై జరుగుతున్న
అత్యాచారాలకు
విముక్తి ఎప్పుడు?
మనిషిస్వార్థాన్నివిడనాడి
ఆధ్యాత్మిక చింతనలో
మునిగి మోక్షం దరి చేరేదెన్నడు?"



-రాయవరపు సరస్వతి
9885656356

## నా జండా తీరు బాగుంది

నా దేశం
కాటేసే పాముకు
పాలు పోసి
పూజ చేసే దేశం నాది
శత్రువు శరననీటే చాలూ
ప్రాణం యిచ్చే సంస్కారం నాది
గోవు నా తల్లి
గోపురం నా యిల్లు
నది నా పుట్టిల్లు
మత సామరస్యనీ
నాకు మెట్టిల్లు
అన్యులకు సహితం
నాది జీవగడ్డ
నాలుగు వేదాలు
నన్ను నడిపిస్తూ వున్నాయి
ఆది పురుషులు నేర్పిన
ఆధ్యాత్మికం
నాలో అవసరానిక సరిపోయేంత
దేవుడ్ని నమ్మిన నా భక్తి
యిచ్చింది నాకు శక్తి
చూపింది నాకు ముక్తి
సాధువుల పుట్టలు నా సంపత్తి
సత్యమే జయం' నా సూక్తి
రామానుజుల ఆదిశంకరులను
కన్న నా తల్లి
వెనుకాడలేదు
వివేకా రామకృష్ణులకు
నా సంస్కారం
నుదుట బొట్టు
దోవతీ పంచేల కట్టు
చీర సొగసు,
నుదుట పైసంత బొట్టు
పూలు, పుస్తె, మట్టెలతో
గాజుల సవ్వడితోడై
స్త్రీ అంటే ఏమిటో చూపింది.
భారతీయతను నిలిపింది
నా దేశం ప్రపంచానికి
శాంతికపోతాన్ని చూపింది
అహింసా వాదాన్ని నేర్పింది
కరోనా టీకాను
ప్రపంచానికి పంచేస్తు
ఝళిపిస్తున్న నా జండా
తీరు బాగుంది
ఈ రోజు దాని ఠీవి బాగుంది.



-కందుకూరి మనోహర్
9908231588

## లోపలి రూపం

మాట మాటలో
తేనెల ఊటలు
మనసు ఒరలో
దాచిన ఈటెలు.
మిసమిస వన్నెల మాటున
నాగుపాము బుసలు
పలుకుల చినుకుల మేఘం
లోపల పిడుగుల దెసలు.
అంతరంగ రంగస్థలంలో
అంతులేని నాటకాలు
పూటకో వేషం కట్టే
బూటకపు విన్యాసాలు...
చిరునవ్వుల వెనుక
ఈర్ష్యల అలలు
పొగడ్తల చెట్టు ఎక్కించి
పడగొట్టే కళలు...
ముందొకటీ వెనుకొకటిగా సాగే
జిత్తులమారి తనంతో
విషం కక్కే కాలుష్యపు
తీరాలు గా
మనిషి లోపల నక్క బుద్ధులు
చెప్పే సుద్దులన్నీ
ద్రోహ చింతనా వలయపు
చీకటి రేఖలు
తాను తీసిన గోతిలో తనే
పడ్డాక గానీ
తెలియదు మనిషికి
మంచీచెడుల సరిహద్దులు..



-వెల్మల జయపాల్ రెడ్డి
9441168976

## నానీలు

ఆ నది గర్భంలో
బడబానలం మున్నట్లే
సంసార దర్పం లో
బాధల బంధాలు.

ఆ నదులు
స్వచ్ఛత కోల్పోయే
కారణం
తీరాన పరిశ్రమలు.

ఆ నదిలో
జాలరి వల విసిరాడు
సంసారానికి
జీవనం లాగాడు.

ఆ నదులు
నేడు గ్లోబల్ వార్
పాలకుల తప్పిదాలకు
చెల్లించే మూల్యం.

ఆ నదితో
చేతులు కలపండి
ప్రగతికై
జలంతో అభిషేకిస్తుంది.

ఆ నది శాంతి
ప్రవచనాలు వినిపించే
నంది కొండలో
నాగార్జునుడు



- తుమ్మా రాజా
8099918883

## నేటి భారతం

ధారలుగా కురుస్తోంది తెరపేదీ కాన రాదు
దీన జనుల వెతలన్నీ కరిగేదీ కాన రాదు!!

వరదలందు చిక్కిపోయె నీటిలోన పంటలన్ని
రైతన్నా బాధలకు తరుగేదీ కాన రాదు!!

తిండిలేక అలమటించి బాధపడెడు పేదోడికి
మాయరోగ మంటకుండ సురుగేదీ కాన రాదు!!

పట్టనట్టి నేటి యువత నడచునట్టి తీరు చూడు
పబ్బులంటు తిరుగాడా సిగ్గేదీ కానరాదు!!

విశ్వమంత ఎగబాకుతు ఎదుగుతున్న రోగమంత
పీడించే కరోనాకు మరుగేదీ కానరాదు!!

చావులేని రోజెపుడును వచ్చేదీ ఓ సీతా
ప్రజలకేమొ దుఃఖాగ్ని ఆగేదీ కానరాదు!!



-డా.చీదెళ్ళ సీతాలక్ష్మి
9490367383

## అదృశ్య కదలిక!

నిరసన గళం నింగి కెగిసేదాక
నిండు కుండ యెపుడు
తొణికియుండే దాక
వేచి యుండవలదు
నివురు గప్పిన నిప్పు
తోసుకొచ్చినపుడు
అగ్ని జ్వాలలు దెచ్చు ఆర్తనాదాలు
అపభ్రంశపు సంకేతాలు
ఆత్మహత్యలు కూల్చేగోడల పునాదులు
ఆది లోన తృంచేసే ప్రయత్నం
ఆర్తుల కనందకరమగు సోపానం
అణచివేత ఆపద్ధర్మ ప్రయత్నమైనా
అధికార పునాదుల కదలికకు సూచికే...
అర్థం చేసుకుంటే అంతా కుశలమే
లేకుంటే మనమింటికే..!!



-యెనిశెట్టి గంగా ప్రసాద్.
9866447234.

## అనురాగ వనమే... చీకటి

చిక్కటి చీకటిని
ఎప్పటికీ శత్రువుగానే
చూస్తానంటావెందుకు?
విశ్రాంతినివ్వడానికి పిలిచిన
స్వాగత సౌదం అనుకోవొచ్చుగా!

దినం తనువులో సగభాగమై
నిత్యం నీకు సహకరించే నిశి కృషిని
నిందిస్తావెందుకు?
జనం మేలుకోరి వచ్చిన
అనురాగవనం అనుకోవొచ్చుగా!.

రాకాసిలా వెలుగును మింగేసిందని
పదే పదే మాటలతో
రాచి రంపాన పెడతావెందుకు?
పగటి దీపమైన
సూర్యునికే సెలవిచ్చి
విధుల్లో చేరిన విశాల హృదయం
అనుకోవొచ్చుగా!

చోరకళా ప్రదర్శనలు
చోటుచేసుకున్న కాలం
అనుకుంటావెందుకు?
జగదానందదాయకమైన
జానపద కళారూపాల
ప్రదర్శనకు కూడా
అనుకూలమైన సమయం అదే
అనుకోవొచ్చుగా!

చీకటంటే....
భయం కుత్తుకలో పూసి
ఒళ్ళంతా వణుకుపుట్టించే
పిశాచికి ప్రతిరూపం కాదు
అది గగన తార అందాల ప్రదర్శనకు
అవకాశం కల్పించిన
ఆధునిక రంగస్థలం.

చీకటంటే....
పగటి దేహం మీద పరుచుకున్న
నల్లని పాన్పు కాదు
చెమట చుక్కను
తన ఒడిలో సేదదీరుమని కోరిన
సేవాహృదయం

చీకటంటే...
పగటి రెక్కలకు పట్టుకున్న
అలసట దుమ్మును దులిపేది
కాలుష్యాన్ని కాస్త తగ్గించి
కావలసినంత విశ్రాంతినిచ్చి
నరుని ఆయుష్షును
నాలుగు కాలాలు పెంచేది



-కమలేశ్
9160396596

## నానీలు

నా స్వప్న కర్మాగారానికి
నేడు షష్ఠిపూర్తి
లాస్‌లో ఉంది
లాకౌటే గతి.

మన పనులు సగం
కాలం పూర్తి చేస్తుంది
మిగతాది
మనం పూరించాలి

కవిత్వం రాసే తొందరలో
కొన్ని భావాలు
జారిపోయాయి
అర్థం చేసుకోండి.

ముక్కలు ముక్కలుగా
నరికినా
ఆదరిస్తారు జనం
టి.వి. సీరియళ్ళను

మంచం మీద పడక
దంపతుల స్వర్గం
ఇరుగుండెల్లో
ఎగసే మౌనరాగం

లేచివుళ్ళకు
రేపటిపై ఖరోసా
ముదురాకులకే
ఎప్పుడాగు శ్వాస?



- ఉమ్మడిశింగు రాఘవరావు
సెల్: 9247108893

